ఖాళీ బిందెలతో మహిళల నిరసన

బొల్లారం, మార్చి 27 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీలో నెలకొన్న సమస్యలపై బుధవారం కాలనీవాసులతో కలిసి కౌన్సిలర్ గోపాలమ్మ మున్సిపల్ తాత్కాలిక కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతోపెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గోపాలమ్మ మాట్లాడుతూ 1983లో ఏర్పడిన బీసీ కాలనీ నేటి వరకు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దాదాపు 600 ఇండ్లు గల కాలనీలో 4000 మంది ప్రజలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాలనీలో నేటికీ విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం, బస్తీ దవఖాన, కమ్యూనిటీహాల్, రేషన్ షాపు, పార్కులు లేక దుర్భర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రింగ్ రోడ్డుకు లోపలే ఉన్న కనీసం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉందన్నారు. వార్డు అభివృద్ధిపై ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిపారు. కానీ చర్యలు శూన్యం అన్నారు. కాలనీ సమస్యలపై ఎన్నోమార్లు అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. 30 ఏండ్ల నుంచి ఓట్లు వేయించుకుంటున్నా అభివృద్ధికి మాత్రం సహకరించడం లేదని కౌన్సిలర్ వాపోయారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను వార్డు ప్రజలు మూకుమ్మడిగా బహిష్కరిసామని హెచ్చరిస్తూ మున్సిపల్ మేనేజర్ నిర్మల రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.

భాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ కాలనీ మహిళలు

మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ గోపాలమ్మ

సీసీఎల్ఏ అధికారిగా అవతారమెత్తి!

సీసీఎల్ఏ అధికారిగా అవతారమెత్తిన అనిరుధ్

అమీన్‌పూర్, మార్చి 27 : అమీన్‌పూర్ మున్సిపల్, మండలపరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి నేను అనిరుధ్‌ను.. సీఎం పెషీ నుంచి ప్రత్యేక అధికారిగా వచ్చానంటూ భూరికార్డులు అందజేయాలని హుకుం జారీచేస్తూ హల్‌చల్ చేసినట్లు పలువురు అధికారులు వాపోయారు. తాను గతంలో సీసీఎల్ఏ కార్యాలయంలో అధికారిగా బాధ్యతలు నిర్వహించానని అమీన్‌పూర్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై పూర్తి సమాచారం ఉందని హెచ్చరించారు. దీంతో పలు కార్యాలయాల అధికారులు దిక్కుతోచని స్థితిలో సదరు వ్యక్తి వద్ద గౌరవాన్ని ప్రదర్శిస్తూ అడిగిన దానికి తప్పకుండా వివరాలు అందిస్తామంటూ తల ఊపారు. ఆ వ్యక్తి నిజంగానే సీఎం పేషీ ప్రత్యేక అధికారినా? లేదా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా..? అని అధికారులు అయోమయంలో పడ్డారు. అంతేకాకుండా అమీన్‌పూర్ మండల పరిధిలోని పటేల్‌గూడ పంచాయితీలో ఓ బిల్డర్ నిర్మిస్తున్న రెండు భవనాలను అక్రమ నిర్మాణం అంటూ జేసీబీను పట్టుకెళ్లి ఆ నిర్మాణాలను కూల్చి వేయించారు. స్థానికంగా ఉన్న పంచాయతీ అధికారికి గానీ, బిల్డర్‌గానీ, ఎటువంటి సమాచారం లేకుండా కూల్చివేయడంతో అవాక్కయ్యారు. చివరగా రెవెన్యూ అధికారి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆ అజ్ఞాత వ్యక్తిని స్టేషన్‌కు పిలిపించుకున్నారు. పోలీసులతో సైతం తాను సీసీఎల్ఏ అధికారిని అంటూ నమ్మబలికాడు. అయితే మీ కార్యాలయం నుంచి ఏదైనా ఆర్డర్ ఉంటే ఇవ్వాలంటూ చెప్పడంతో అయ్యగారి నిజస్వరూపం బయటపడింది. కాగా, పటేల్‌గూడ పంచాయితీ ఈవో రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ తెలిపారు.

ఎల్లమ్మ దయతో ప్రజలు సుఖంగా ఉండాలి

రామారంలో హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్ మార్చి 27: రేణుకా ఎల్లమ్మ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిలోని రామారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ప్రతిష్ఠ కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మొక్కలు చెల్లించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుంత్ మారగోని, మహేశ్, మండలాధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు.

'ఉపాధి'లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న అదనపు పీడీ బాలరాజ్

రాయికోడ్, మార్చి 27 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వలసలు నివారించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపాధి పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఉపాధిహామీ పథకం అదనపు పీడీ బాలరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రాయికోడ్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బాల్‌రాజ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో జనవరి 2022 నుంచి మార్చి 2023 వరకు చేపట్టిన పనులను తనిఖీ చేశామన్నారు. కొన్ని గ్రామాల్లో పనులు సక్రమంగా నిర్వహించలేదన్నారు. వారిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎంఎం షరీఫ్,అధికారులు రాజు, నాగేశ్వర్,బోజి రెడ్డి, రమేశ్, గురుపాదం, విష్ణు,తుక్కప్ప, వరప్రసాద్, మురాలి ఉన్నారు.

రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి

లక్ష్మణ్ (ఫైల్)

గుమ్మడిదల, మార్చి 27 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీరన్నగూడెం రాడ్‌రోలింగ్ పరిశ్రమ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, కొండపూర్ మండలం, తోగర్‌పల్లి గ్రామానికి చెందిన పడమటి లక్ష్మణ్(27) మంగళవారం గుమ్మడిదల మండల కేంద్రంలో బంధువుల అంత్యక్రియలకు వెళ్లి తిరిగి ఇంటి వస్తున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. వీరన్నగూడెం గ్రామశివారులోని రాడ్‌రోలింగ్ పరిశ్రమ సమీపంలో జిన్నారం నుంచి అతివేగంగా వస్తున్న డీసీఎం ఎదురుగా బైక్‌పై వస్తున్న లక్ష్మణ్‌ను ఢీకొట్టింది. దీంతో లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సాయంతో సూరారంలోని మల్లారెడ్డి దవఖానకు తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి తండ్రి పడమటి వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పారిశ్రామికవాడలో వాహన తనిఖీలు

బొల్లారం, మార్చి 27 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బొల్లారం పారిశ్రామికవాడలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. మంగళవారం రాత్రి సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాల తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీఐ గంగాధర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా వాహనదారులు తనిఖీలకు సహకరించాలన్నారు. వాహనదారులు సరైన పత్రాలు ఉన్నప్పుడే రోడ్డుపైకి రావాలని సూచించారు. లేనియెడల వాహనాలను సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ తొలగింపు

పటాన్‌చెరు, మార్చి 27 : ముత్తంగి గ్రామ పంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీశైలంను తొలగించినట్లు గ్రామ కార్యదర్శి దయానంద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న వ్యక్తిపై వివిధ అభియోగాలు మోపారు. ఈ నెల 21 నుంచి విధులకు రావొద్దని పంపించినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్‌పై వచ్చిన ఆరోపణలను పై అధికారులకు తెలియజేశామని, అతడిపై వచ్చిన ఆరోపణలపై పూర్తి విచారణ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

మాక్‌పోలింగ్ తీరును పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 27: లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టోరల్ అధికారులదే కీలక బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సంగారెడ్డి, పటాన్‌చెరు పరిధి సెక్టార్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై మాక్ పోల్ ఏర్పాటు చేశారు. ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా మాక్ పోల్ డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు సాంకేతిక అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి పోలింగ్‌స్టేషన్‌లో ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ప్రతిసెక్టార్ అధికారులకు 12 పోలింగ్ స్టేషన్ల పరిధి ఉంటుందన్నారు. పీవోలకు ఏప్రిల్ 1, ఏపీవోలకు ఏప్రిల్ 2వ తేదీల్లో ఎన్నికల శిక్షణ ఉంటుందని, ఎన్నికల విధుల ఉత్తర్వుల ప్రకారం ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని, హాజరుకాని వారికి షోకాజ్ నోటీసులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఏఆర్వోలు, తహసీల్దార్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని పేర్కొనారు. శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ మెటీరియల్ అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమావేశ మందిరంలో ఈవీఎంలు ఏర్పాటు చేసి మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్వో పద్మజా రాణి, ఆర్డీవోలు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తారా కళాశాల పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 27: కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పరీక్ష షెడ్యూల్‌ను స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ బుధవారం విడుదల చేశారు. సెమిస్టర్-2,4,6 రెగ్యులర్ విద్యార్థులతో పాటు 2019-20 నుంచి 2023-24లో ఎన్‌రోల్ అయిన సెమిస్టర్-1,2,3,4,5,6 బ్యాక్‌లాగ్ విద్యార్థులు నిర్దేశించిన పరీక్ష ఫీజును ఈ నెల 30లోగా చెల్లించాలన్నారు. ఏప్రిల్ 2తేదీ వరకు రూ. 500ల అపరాధ రుసుంతో చెల్లించవచ్చన్నారు. అయితే 2023-24 విద్యా సంవత్సరానికి కళాశాల అడ్మిషన్ ఫీజు పూర్తిగా చెల్లించిన విద్యార్థులు మాత్రమే పరీక్ష ఫీజు చెల్లించేందుకు అర్హులన్నారు. రెగ్యులర్ విద్యార్థులకు 75 శాతం హాజరు విధిగా ఉండాలన్నారు. కళాశాల వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని, నిర్దేశిత పరీక్ష ఫీజును అక్టోపాడ్ ద్వారా చెల్లించి రశీదు జత చేయాలన్నారు.

మల్లన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

మల్లన్న జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, మార్చి 27 : ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో ఉన్న భ్రమరాంబమల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆర్సీపురంలో మల్లన్న జాతర మహోత్సవాన్ని మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుకు ఆర్థికసాయం



విద్యార్థిని శ్రావ్యలతకు చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 27 : విద్యార్థిని ఉన్నత చదువుకు ప్రొటెం మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి అండగా నిలిచారు. ఆర్సీపురం డివిజన్‌లోని మయూరినగర్‌లో ఉన్న గీతాభూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పి. శ్రావ్యలత బైపీసీలో 981 మార్కులు సాధించింది. ఆ విద్యార్థిని నీట్ కోచింగ్ కోసం వీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భూపాల్‌రెడ్డి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి చెక్కుని విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రావ్యలత చదువుకు ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి అండగా నిలిచారని తెలిపారు. బైపీసీలో శ్రావ్యలత 981 మార్కులు సాధించినందుకు ఆమె ప్రత్యేకంగా అభినందించారు. నీట్‌లో కూడా ర్యాంకు సాధించి మెడిసిన్‌లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. శ్రావ్యలత ఉన్నత చదువుకు తమ కుటుంబం అండగా నిలుస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్, ఐలేశ్, శ్యామ్, విద్యార్థినీ తల్లిదండ్రులు వెంకటరామయ్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ ప్రతిష్ఠాపనోత్సవాలు

కర్చల్‌లో రేణుకా ఎల్లమ్మదేవి గుడిలో పూజలు చేస్తున్న నాయకులు

రాయికోడ్, మార్చి 27 : మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో నుతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ రేణుకా ఎల్లమ్మదేవి ఆలయంలో శ్రీ రేణుకా ఎల్లమ్మదేవిని ప్రతిష్ఠాపన జరిగిందని మండల జైగొడ సంఘం అధ్యక్షుడు బాబాగౌడ్ తెలిపారు. బుధవారం స్థాపిత దేవతపూజ, యంత్ర ప్రతిష్ఠ, శ్రీ రేణుకా ఎల్లమ్మదేవి, ధ్వజ, శిఖర ప్రతిష్ఠ, హారతి తీర్థ ప్రసాదములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, మాజీ జడ్పీటీసీ అంజయ్య, ఎంపీపీ మొగులప్ప, ఎంపీపీ వైస్ చైర్మన్ మమత కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సింహులు పాల్గొని ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యాక్రమంలో మండల జైగొడ సంఘం అధ్యక్షుడు బాబాగౌడ్,మాజీ సర్పంచ్‌లు పి. కేధారినాథ్‌పాటిల్, బాబుకు మార్, శ్రీనావాస్ రెడ్డి,నాయకులు నాగారాజుగౌడ్, ప్రభుచారి, జైపాల్‌రెడ్డి, మంచేందర్, అలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గౌడ్, సంగమేశ్వర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్,విష్ణు గౌడ్, గాజుల పణిరాజు ఉన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫౌండేషన్ ప్రతినిధులు

క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

బొల్లారం, మార్చి 27 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వప్నిక రేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండర్ మహాలక్ష్మి, ముఖ్య అతిథులు స్పర్శ కౌన్సిలర్లు పద్మ, శేష, శారద మాట్లాడుతూ అమ్మాయిల వ్యక్తిగత పరిశుభ్రత తరచుగా వచ్చే ఆరోగ్య సమస్యలపై క్షుణ్ణంగా వివరించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవశ్యకతపై అవగాహన కల్పించారు.

అనంతరం హిమాయత్ నగర్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆనంద్ పాఠశాల అవసరాలకు ప్రింటర్ అందజేశారు. బాలిక విద్యార్థులకు ఇన్సినిలేటర్, శానిటరీ న్యాప్కిన్స్ అందజేయగా మల్టీ స్పెషాలిటీ దవఖాన ప్రతినిధులు శ్రీనివాస్ ప్రోటీన్ బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు స్వప్నిక, రేహాకొండలరావు, రూప, జానకి, శ్రీలత, డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ ఫౌండర్ రేణి, స్నేహహస్తం సభ్యులు హిమబిందు, పాఠశాల హెచ్ఎం మంగీలాల్ ఉపాధ్యాయులు ప్రతిభారాణి, రాజేశ్వరి, సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

ఝరాసంగం, మార్చి 27 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి చేయకుండా మోసం చేసిందని జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మండలంలోని మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఆధ్వర్యంలో 25 గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలకు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ బీజేపీ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన

ఆలయంలో వీరభద్రేశ్వర స్వామి

న్యాల్‌కల్, మార్చి 27 : మండలంలోని హద్నూర్ గ్రామంలోని వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వీరభద్రేశ్వర స్వామి, బసవన్న, శివలింగాలను ప్రతిష్ఠించారు. ఆనంతరం స్వామి వారి విగ్రహాలకు అభిషేకం, హారతి తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో హోమాన్ని నిర్వహించారు. ఆనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు సంకష్టహర చతుర్థి

రేజింతల్ సిద్ధివినాయకుడు

న్యాల్‌కల్, మార్చి 27 : మండల పరిధిలోని రేజింతల్, హద్నూర్, చీకూర్తి గ్రామాల్లోని సిద్ధి, వర సిద్ధి వినాయక ఆలయాల్లో గురువారం సంకష్టహర చతుర్థి వేడుకలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు స్థానిక ఆలయాల ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు మన రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు హాజరుకానున్నారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ప్రజా సమస్యలు పట్టవా?

కోహీర్, మార్చి 27 : జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్తా ఆరోపించారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలోని 37వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించడం లేదని మండిపడ్డారు. విద్యుత్ దీపాలు కూడా సరిగ్గా ఏర్పాటు చేయడం లేదన్నారు. గత నెలలో మంత్రి దామోదర రాజనర్సింహా మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించినా.. ఏ మాత్రం ఫలితం కనిపించడం లేదని విమర్శించారు. బహుళ అంతస్తుల భవనాలు, జాతీయ రహదారి పక్కన నిర్మించిన వాణిజ్య కేంద్రాల నుంచి ఆస్తి పన్ను వసూలు చేయడం లేదన్నారు. దీంతో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం కలుగుతున్నదని వివరించారు. ఇంటి అసిస్మెంట్ కోసం దరఖాస్తుదారులు మున్సిపల్ కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి దామోదరతో పాటు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

చెంగిచెర్లలో దాడి హేయమైన చర్య

ఎస్సైకి వినతిపత్రం ఇస్తున్న హిందూ పరిరక్షణ సమితి సభ్యులు

జిన్నారం, మార్చి 27: మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో హోలీ సంబురాలు జరుపుకొంటున్న హిందువులపై ముస్లింల దాడి హేయమైన చర్య అని జిన్నారం మండల హిందూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిన్నారం ఎస్సై విజయరావు, ఉపతహసీల్దార్ మల్లికార్జునస్వామికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మండల అధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హిందువులు హోలీ సంబురాలు జరుపుకొంటుంటే వారిపై దాడి చేయడం అన్యాయమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు, చిన్నారులపై మూకుమ్మడి దాడి చేయడం సహించరానిదన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రతినిధి రవి, నాగులూరి నర్సింహులు, యాదం వినోద్, భార్గవ్, ప్రతాప్‌రెడ్డి, వినోద్, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

కృష్ణానంద ఆశ్రమంలో రుద్రాభిషేకాలు

గుమ్మడిదల, మార్చి 27: మండల కేంద్రంలోని గుమ్మడిదల రాంనగర్ కాలనీలోని కృష్ణానంద ఆశ్రమంలో రంగంపేట మధవానంద ఆశ్రమపీఠాధిపతి గురుమాధవానంద సరస్వతీ పర్యవేక్షణలో భక్తులు సామూహిక రుద్రాభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం కృష్ణానంద ఆశ్రమంలో స్వామిజీ శిష్యులు, భక్తులు సంయుక్తంగా రుద్రాభిషేకాలు, శ్రీమాత్రేనమ జపాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతీ మాట్లాడుతూ నిత్య దైవనామస్మరణలతో ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

మంగంపేటలో విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు

హోమంలో పాల్గొన్న భక్తులు

జిన్నారం, మార్చి 27 : మంగంపేట గ్రామంలో ఆంజనేయస్వామి, నవగ్రహ, బొడ్రాయి, ఊరడమ్మ, లింగమయ్య, ఎల్లమ్మ, పోచమ్మ, నాగులమ్మ విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 26న ప్రారంభమైన ప్రతిష్ఠాపనోత్సవాలు 28 తేదీ వరకు జరుగుతాయి. మొదటిరోజు దేవతామూర్తుల ఊరేగింపు, అగ్నిప్రతిష్ఠ, మండపారాధన, జలాధివాసం నిర్వహించారు. 27న హోమం, ధాన్యాదివాసం తదితర కార్యక్రమాలు జరిగాయి. 28న ఉదయం హోమాలు, మహాపూర్ణాహుతి, వేద ఆశ్వీరచనం కార్యక్రమాలు జరుగనున్నాయి. 31న బొడ్రాయి, ఊర్ల పోచమ్మ, ఒకటిన (సోమవారం) దుర్గమ్మ, భూలక్ష్మి, 2వ తేదీ ఎల్లమ్మ, నల్లపోచమ్మ, 3వ తేదీ ఊరడమ్మ, లింగమయ్యకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో వైస్ఎంపీపీ గంగురమేశ్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

అడవికి నిప్పు పెడితే కఠిన చర్యలు

ఎఫ్ఆర్వో వీరేంద్రబాబు

గుమ్మడిదలై మంబాపూర్ అడవిలో మంటలను ఆర్పేస్తున్న అటవీశాఖ ఉద్యోగులు

గుమ్మడిదల, మార్చి 27 : అడవులకు నిప్పు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి వీరేంద్రబాబు, గుమ్మడిదల సెక్షన్ అధికారి మంజిత్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలో మాట్లాడారు. ఇటీవల మంబాపూర్, గుమ్మడిదల తదితర అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు అడవులకు నిప్పుపెట్టి అటవీ సంపదకు తీవ్రనష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంట